Estd : 1999
HINDU COLLEGE OF PHARMACY
Amaravathi Road, GUNTUR-522 002. (A.P.)
Affiliated to Acharya Nagarjuna University and Recognized by
AICTE, PCI, UGC 2 (f) & 12 (B)-New Delhi, Certified by ISO-9001-2015
E-mail: hcopgnt@gmail.com, Visit us: www.hcopguntur.ac.in
Phone: +91-863 – 2221935, Fax: +91-863-2217783, Mobile: +91-9912342122

Programme Title: Plantation program “EK PED MAA KE NAAM” .
Programme Description: Organised plantation program “EK PED MAA KE NAAM” at Rama Nama Kshetram by our NSS unit.
Date: 31/07/24
Venue: Hindu College of Pharmacy



సాక్షి

అమ్మ పేరుతో మొక్కలు నాటిన విద్యార్థులు

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రధాని మోదీ ప్రతిపాదించిన 'అమ్మ పేరుతో ఒక్క మొక్క' కార్యక్రమాన్ని అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగ విద్యార్థులు సోమవారం సంపతినగర్‌లోని శ్రీరామనామ క్షేత్రంలో నిర్వహించారు. ఇందులో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణతోపాటు అందరికీ ఉపయోగపడేలా మామిడి, తులసి, మారేడు, దానిమ్మ వంటి మొక్కలను నాటినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పి. సీతారామయ్య, ఫార్మకాగ్నసీ విభాగాధిపతి డాక్టర్ ఎం. రామయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు. మొక్కలు నాటడంలో

విద్యార్థులతో మొక్కలు నాటిస్తున్న నాగభూషణం, సీతారామయ్య, అధ్యాపకులు

సహకారాన్ని అందించిన శ్రీరామనామక్షేత్రం నిర్వాహకులకు కళాశాల ట్రస్టీస్ జూపూడి రంగరాజు, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదన రావు ధన్యవాదాలు తెలిపారు.

06/08/2024 | Guntur(Guntur West) | Page : 9
Source : https://epaper.sakshi.com/

ఆంధ్రపత్రిక

హిందూ ఫార్మసీ కళాశాల జాతీయ సేవా సంస్థ వారిచే
అమ్మపేరిట ఒక మొక్క కార్యక్రమం

గుంటూరు : ఆగస్టు 5(ఆంధ్రపత్రిక): స్థానిక అమరావతి రోడ్డు నందు గల హిందూ ఫార్మశీ కళాశాలలోని జాతీయ సేవాసంస్థ (NSS) విద్యార్థులు గుంటూరు సంపత్ నగర్ లోని శ్రీ రామ నామ క్షేత్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడ్ర ప్రతిపాదించిన "అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమం" లో భాగంగా మొక్కలు నాటినట్లు కళాశాల ట్రస్టీస్ జూపూడి రంగరాజు మరియు కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు తెలియచేశారు. మొక్కను అమ్మతో పోల్చారంటే వాటి విలువ ఎమిటో మనం గ్రహించాలని, భావితరాలకు ఆరోగ్యకరమైన, అన్నే దరమైన భవిష్యత్తును అందించడం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా, ప్రకృతిలోని అన్ని ప్రాణులను రక్షించుకోవటం మనందరి బాధ్యత. ప్రకృతి పరిరక్షణకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఉద్యమస్ఫూర్తితో ముందుకు సాగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి, తులసి, మారేడు, దానిమ్మ లాంటి మొక్కలను నాటారు. కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.సీతారామయ్య, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, ఫార్మకాగ్నసీ విభాగాధిపతి డాక్టర్ ఎం.రామయ్య మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని విధాలుగా సహకరించిన శ్రీ రామ నామ క్షేత్ర నిర్వాహకులకు మరియు వారి సహచరులకు కళాశాల ట్రస్టీస్ జూపూడి రంగరాజు తమ అభినందనలు తెలియచేశారు.